క్లుప్తంగా

10న 5కే రన్



జనగామ: డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా జనగామ పోలీసుల ఆధ్వర్యాన ఈ నెల 10వ తేదీన యశ్వంతాపూర్ ఎల్లమ్మ టెంపుల్ నుంచి జిల్లా కేంద్రం ఆర్టీసీ చౌరస్తాలోని పోలీసు కంట్రోల్ రూం వరకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఏసీపీ పార్థసారధి తెలిపా రు. సీఐ రఘుపతిరెడ్డితో కలిసి గురువారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి ఉన్నవారు ఈనెల 6 లోపు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ లింకులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇందులో పాల్గొనే వారికి టీషర్టుతోపాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచే మహిళలు, పురుషులకు బహుమతులను అందజేస్తామని పేర్కొన్నారు.

వర్గీకరణ చరిత్రాత్మకం

జనగామ: ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ బెంచ్ చరిత్రాత్మకమైన తీర్పును వెలువరించిందని జాతీయ మానవ హక్కుల రాష్ట్ర కమిటీ నాయకులు యాసారపు కరుణాకర్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాదిగలు మూడు దశాబ్దాలుగా చేసిన పోరాటం నేడు ఫలించిందని చెప్పారు. మాదిగలకు విద్య, ఉద్యోగాల విషయంలో జరుగుతున్న అన్యాయంపై మంద కృష్ణమాదిగ చేపట్టిన అలుపెరుగని పోరాటంతోనే సాధ్యమైయిందన్నారు. వర్గీకరణకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా, కుల సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ



జనగామ రూరల్: జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పావని కుమారి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం పావని కుమారికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

పరామర్శ



జనగామ: కాంగ్రెస్ జనగామ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎండీ అన్వర్‌కు ఇటీవల మోకాలి సర్జరీ కాగా గురువారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగారాఘవరెడ్డి పరామర్శించారు. అన్వర్ ఆరోగ్యంపై వాకబు చేశారు. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి పార్టీ కార్యాక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని జంగా ఆకాంక్షించా రు. అంతకు ముందు జంగాను పలువురు నాయకులు శాలువాతో సత్కరించారు. కాగా, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన గనిపాక మహేందర్‌ను కూడా సత్కరించారు. నాయకులు వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, జనగామ వీరేందర్‌రెడ్డి, డాక్టర్లు లక్ష్మీనారాయణనాయక్, రాజమౌళి, కొత్త కరుణాకర్‌రెడ్డి, సర్వల నర్సింగారావు, గుండ శ్రీధర్‌రెడ్డి, చింతకింది మల్లేశం, వెంకటరమణ ఉన్నారు.

'ఇంటర్మీడియట్ విద్యను విస్మరిస్తే అధోగతే'

దేవరుప్పుల: కన్న తల్లిదండ్రులు కన్న కలల సాకారం చేసే ఇంటర్మీడియట్ విద్యను విద్యార్థులు నిర్లక్ష్యం వహిస్తే జీవితాలు అధోగతిపాల వుతాయని మానసిక వైద్యుడు సిద్దారెడ్డి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదీలిపై వర్ధన్నపేట నుంచి వచ్చిన ప్రిన్సిపాల్ కళ్లూరి జితేందర్‌రెడ్డికి అధ్యాపకబృందం స్వాగత సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మానసిక ఒత్తిడి ఆరోగ్య సమస్యలపై సిద్దారెడ్డి అవగాహన కల్పించారు. అధ్యాపకులు భాస్కర్, అరుణాకర్, రాధిక, రహీమున్నీషా, హరితకుమారీ, రవీందర్, ఉదయ్, మహేష్, శ్రీనివాస్, సుమ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

కొడకండ్ల: విద్యుదాఘాతంతో గురువారం మండలకేంద్రానికి చెందిన రైతు బొల్లి నాగరాజు ఆవు మృతి చెందింది. బాధిత రైతు కథనం ప్రకారం పత్తి చేనులో దున్నిన అనంతరం మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో మేత మేసేందుకు వెళ్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపాడు. ఇటీవల రూ.75 వేలు పెట్టి కొనుగోలు చేసిన ఆవు విద్యుదాఘాతంతో మృతి చెందడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి

● జిల్లా సంక్షేమ అధికారి జయంతి

లింగాలఘణపురం: చిన్నారుల్లో తల్లి పాలతోనే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు తాగించాలని జిల్లా సంక్షేమ అధికారి జయంతి అన్నారు. మండలంలోని నెల్లుట్ల అంగన్‌వాడీ–2 కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెక్టార్ సమావేశం జరిగింది. సూపర్‌వైజర్ సావిత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ పుష్ప, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తల్లిపాలు శిశువుకు అమృత సమానం

రఘునాథపల్లి: తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని, ప్రతి ఒక్కరూ అమ్మపాలపై అవగాహన కలిగిఉండాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఫ్లోరెన్స్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సబ్‌సెంటర్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. శిశువు జన్మించాక వీలైనంత త్వరగా ముర్రుపాలు పట్టాలని, తద్వారా తల్లీ, బిడ్డలిద్దరికి శ్రేయస్కరమన్నారు. ఈ నెల 7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ సరస్వతి, ఏఎన్‌ఎం సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు దోహదం

జనగామ: శిశువు జన్మించిన గంటలోపు తల్లిపాలు(ముర్రు) తాగిస్తే బిడ్డ ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత అన్నారు. పట్టణంలోని సత్రంకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. శిశువుకు తల్లిపాలు పట్టిస్తే తేలికగా జీర్ణమవుతాయని, అందులో అనేక పోషకాలు ఉంటాయన్నారు. దీంతో పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు ఉపయోగపడడంతో పాటు పలు రకాల కేన్సరుల రాకుండా అడ్డుకుంటాయన్నారు. తల్లిపాలు బాగా రావాలంటే ప్రొటీన్లు, విటమిన్లతో కూడిన ఆహారం తీసుకోవాలని చెప్పారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన మదర్‌కు రొమ్ము కేన్సర్ రాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రమీల, లక్ష్మి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురం: అవగాహన కల్పిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి జయంతి

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: అంతరాలను పూరించి.. తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించాలని అంగన్‌వాడీ టీచర్ మునిగాల రాణి అన్నారు. మండల కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పుష్పలీల, చంద్రు, కుమార్, గట్టయ్య, భాగ్యలక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీతండాలో..

జఫర్‌గఢ్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని రేగడితండా శివారు కేజీతండాలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలో అవగాహన ర్యాలీ చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్ వీనరాణి ఆయా, తల్లులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: మాట్లాడుతున్న సీడీపీఓ జయంతి



జనగామ: తల్లిపాల వారోత్సవాల్లో అంగన్‌వాడీలు, తల్లులు

పిల్లలకు తల్లి పాలు శ్రేయస్కరం

బచ్చన్నపేట: తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మనోహర అన్నారు. మండలంలోని ఆలింపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, విజయలక్ష్మి, వినోద, ఏఎన్‌ఎంలు మమత, సంపూర్ణ, రజిత, ఆశలు స్వప్న, ప్రమీల పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పాలకులు విఫలం



దేవరుప్పుల: కాసం స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

దేవరుప్పుల: నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పాలకులు ఘోరంగా విఫలం చెందారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు విమర్శించారు. గురువారం సాయంత్రం మండలంలోని నీర్మాలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విప్లవ యోధుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసం కృష్ణమూర్తి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్మారక స్తూపానికి ఘననివాళులర్పించారు. అనంతరం మండల సీపీఐ(ఎం) పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పురవీధుల్లో డప్పుచప్పుళ్లతో కమ్యూనిస్టులు ఎర్రజెండాలతో కవాతు నిర్వహించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభకు పయ్యావుల భిక్షపతి అధ్యక్షత వహించగా ఆయనతోపాటు సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేశ్, సీనియర్ నాయకులు పల్లా కృష్ణారెడ్డి ,జిల్లా కమిటి సభ్యులు చుంచు యుగేందర్, బూడిద గోపి ,జోగు ప్రకాష్,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గోసంగి శంకరయ్య, కాసర్ల మాధవరెడ్డి, ఇంటి యాదిరెడ్డి, గద్దం యాదగిరి, గొడిశాల రాములు, ఆంజనేయులు, వెంకట్ రెడ్డి అంజయ్య, సింగారపు అయోధ్య పాల్గొన్నారు.

కృష్ణమూర్తి సేవలు మరువలేనివి

బచ్చన్నపేట: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాసం కృష్ణమూర్తి సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాసం కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూపోరాట కన్వీనర్ పర్వతం నర్సింహులు, రామగళ్ల అశోక్, తాడూరి వెంకటమ్మ, ఎల్లయ్య, రాజవ్వ, శోభ, ఐలయ్య, మనోహర్ పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాసం కృష్ణమూర్తి చిత్ర పటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఇంజ ఎల్లయ్య, శ్రీలత, లక్ష్మి, నర్సింహస్వామి పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: కాసం కృష్ణమూర్తి అందించిన సేవలు మరిచి పోలేనివని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమ సత్యం అన్నారు. పాలకుర్తి చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో ఏర్పాటు చేసిన కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. చెరిపెల్లి కోమురయ్య, కడారి పెద్ద యాకయ్య, శివరాత్రి సోమయ్య, కాసర్ల సోమయ్య, పద్మ, లక్ష్మణ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

'బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతోనే అందని రుణమాఫీ'



ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

చిల్పూరు: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొదటి, రెండో విడతలో రుణమాఫీ చేసినప్పటికీ ఇండియన్ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతోనే మాఫీ కాలేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్‌లు ఆరోపించారు. ఈ మేరకు మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు ఎదుట రుణమాఫీ కాని రైతులతో కలిసి గురువారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తప్పిదాలను సవరించి రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొల్ల రాజ్‌కుమార్, ఆవుల లింగయ్య, ఆవుల ప్రభాకర్, శివరాత్రి సాలయ్య, కాసాని లింగయ్య, సాదం రామరాజు, బుచ్చయ్య, వెంకటయ్య, కొమురయ్య, జంగం కట్టయ్య, కట్టరాజు, వెంకన్న, కనుకయ్య పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం



స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: చట్టసభ సాక్షిగా మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చేప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జనగామ పట్టణంతోపాటు పలు మండల కేంద్రాల్లో నిరసన తెలిపి సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమాల్లో ఇర్రి రమణారెడ్డి, పెద్ది రాజిరెడ్డి, మాచర్ల గణేశ్, పసునూరి నవీన్, నీరటి సుధాకర్, తేజావత్ గోవర్ధన్, పుస్కూరి శ్రీనివాసరావు, నల్ల నాగిరెడ్డి, సిందె రామోజీ, జక్కుల విజయమ్మ, పేరం రాము, తుకారాంనాయక్, పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ సావిత్రి మల్లేషం ,తీగల దయాకర్, బావండ్ల కృష్ణంరాజు, పింగిలి జగన్‌మోహన్‌రెడ్డి, చిలువేరు లింగం, చింత రవి తదితరులు పాల్గొన్నారు.



నర్మెటలో..



బచ్చన్నపేటలో..



కొడకండ్లలో...

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం



రఘునాథపల్లి: మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



జఫర్‌గఢ్‌లో..



లింగాలఘణపురం: అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకం కానుందని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు అన్నారు. వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు వెలువడిన సందర్భంగా గురువారం పలు మండల కేంద్రాల్లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మందకృష్ణ మాదిగ, అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్‌మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్, పడమటింటి నర్సింహ, పైస రాజశేఖర్, అల్వాల నర్సింగారాదు, ఈరంటి విజయ్‌కుమార్, బాషిపాక ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా, 30 ఏళ్లుగా సుదీర్ మాదిగ పోరాట ఫలితంగా ఏబీసీడీ వర్గీకరణకు సుప్రీం కోర్టు తీర్పుకు ధన్యవాదాలని రాష్ట్ర దళిత నాయకుడు కలకోల యాదగిరి అన్నారు. ఈ విషయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ కృషి అభినందనీయమని అన్నారు.



దేవరుప్పుల చౌరస్తాలో..



బచ్చన్నపేట: బాణసంచా పేల్చుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆటో డ్రైవర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



చిల్పూరు: ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు

స్టేషన్‌ఘన్‌పూర్: ఆటో డ్రైవర్లకు రూ. 100 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం అధ్యక్షుడు మదు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు.

ఆటో యూనియన్ ఆవిర్భావ వేడుకలు

చిల్పూరు: ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేర్చాలని చిల్పూరు ఆలయ అభివృద్ధి శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని పల్లగుట్ట గ్రామంలో స్వయం కృషి ఆటో యూనియన్ నిర్వహించిన ర్యాలీని గురువారం శ్రీధర్‌రావు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, యూనియన్ అధ్యక్షుడు జీడి రమేష్, గద్దం శాయి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ సహజం

నర్మెట: ప్రభుత్వ ఉద్యోగులకు వృత్తి రిత్యా బదిలీలు, పదవీ విరమణలు సహజమని, ప్రజల మన్ననలు పొందడం ముఖ్యమని ఎస్సై నైనాల నగేష్ అన్నారు. స్థానిక పోలీస్ ఠాణాలో దీర్ఘకాలం పీసీగా విధులు నిర్వహించి బదిలీపై జనగామ వెళ్తున్న బానోత్ లక్ష్మణ్ నాయక్‌ను బీజేపీ నాయకులు గురువారం సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు, ఉపాధ్యక్షుడు ధరావత్ వినోద్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బైకాని రంజిత్, అధికార ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్, గిరిజమోర్చా మండల అధ్యక్షుడు కొర్ర సాయినాథ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిగొండ ప్రభాకర్, పీసీలు ప్రవీణ్, వినోద్ పాల్గొన్నారు.



పీసీ లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న సిబ్బంది, నాయకులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



తరిగొప్పుల: తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులకు సీఎం రేవంత్‌రెడ్డి వేతనాలు పెంచి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారని మండల కేంద్రంలో సీఎం చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. గురువారం అంబేడ్కర్ చౌరస్తా వద్ద క్షీరాభిషేకం చేసిన అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో టీం లీడర్ గద్దర్ సాంబయ్య, కళాకారులు గడిపె బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్‌కుమార్, ఎడవల్లి విజయ, బొమ్మెర రవి పాల్గొన్నారు.

విద్యార్థులు మెళకువలు నేర్చుకోవాలి

జనగామ : కంపెనీల ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలకు వెళ్లే ఇంజనీరింగ్ విద్యార్థులు మెళకువలు నేర్చుకోవాలని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు చేపట్టిన ఈ కార్యక్రమంలో సీఈఓ, సీటీఓ ట్రైనర్ అభిజిత్, స్టాయిష్, శ్రీధర్.. విద్యార్థులకు నైపుణ్యం, జ్ఞానంపై తర్ఫీదు ఇచ్చినట్లు చెప్పారు.



మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి

భోజనంలో నాణ్యత పాటించాలి

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని పంచాయతీ కార్యదర్శులు బ్యాంగి రూపాచైతన్య, భరత్‌కిషోర్ అన్నారు. గురువారం మండలంలోని కొడవటూర్, బండనాగారం గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో వారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న రూపాచైతన్య

బాధిత కుటుంబాలకు సాయం

నర్మెట: మండలకేంద్రానికి చెందిన గొట్టె వెంకటయ్య (59), ప్రజ్ఞాపురం కనకయ్య (55)లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కాగా, వారి దశదిన కర్మల సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులను అందజేశారు. ప్రజ్ఞాపురం శ్రీధర్, వలబోజు శ్రీనివాస్, దేవులపల్లి భాగ్యలక్ష్మి, కొన్నె తిరుపతి, పల్లె ప్రభుదాస్, అంజనేయులు తదితరులు ఉన్నారు.

సంతాపం

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు, ముదిరాజ్ సంఘం మత్స్య శాఖ డైరెక్టర్ పొన్నం మొగిళి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, ఎన్‌ఎస్ ఫౌండేషన్ అధినేత నీల శ్రీధర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీల గట్టయ్య, నీల సాంబరాజు, నరసింహులు, రఘు, కుమారస్వామి, వీరస్వామి, పొన్నం నాగరాజు, రాజయ్య, వీరయ్య ఉన్నారు.

బియ్యం అందజేత

జఫర్‌గఢ్: వడ్డెగూడెంకు చెందిన తాపీ మేస్త్రీ తాటికాయల యాదగిరి ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక ఆర్టీసీ డ్రైవర్ పట్టాపురి దాసు 25 కిలోల బియ్యం బాధిత కుటుంబానికి అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ నంచర్ల లత యాదగిరి, పట్టాపూరి విజయ్, నల్లబోయిన రాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచాల అనిల్, యాకుబ్‌పాష ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం



చిల్పూరు: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఇట్టిబోయిన రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా అందజేసిన రూ.44 వేల నగదును మాజీ సర్పంచ్ లొడెం రజితరవీందర్, మాజీ ఎంపీటీసీ మారబోయిన ఐలమ్మఎల్లయ్యలు అందజేశారు. గుండెబోయిన రాజు, కొండ రాజు, కొండ తిరుపతి, రాజయ్య, రాజేందర్, ప్రవీణ్ ఉన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జోగు సోమయ్య మృతి చెందగా ఆయన మృతదేహానికి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. నాయకులు చిలుకూరి నర్సయ్య, రెడ్డిరాజుల రమేశ్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్,కొంగ అశోక్ తదితరులు ఉన్నారు.

బంజారాల సంస్కృతిని కాపాడుకుందాం

దేవరుప్పుల: బంజార సామాజిక సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందామని సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షుడు ధారావత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కడవెండి రెవెన్యూ పరిధి వానకొండయ్య లక్ష్మీనర్సింహస్వామి ఆలయం ముఖ ద్వారం వద్ద ఆగస్టు 9న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో తలపెట్టిన ఆదివాసి గిరిజన దినోత్సవ సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.

సన్మానం

బచ్చన్నపేట: మండల ఎంపీఓగా, ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పదవీ బాధ్యతలను చేపట్టిన మల్లికార్జున్‌ను గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ అసిస్టెంట్‌లు సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఏపీఓ కృష్ణ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకే టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

రఘునాథపల్లి: టీపీసీసీ అధ్యక్ష పరిశీలన జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఆదిష్టానం ఎస్సీ మాదిగలకే టీపీసీసీ ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కడారి నాగేశ్వర్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ సారథ్యంలో మూడు దశాబ్దాలుగా చేసిన వర్గీకరణ పోరాటం న్యాయమైనదిగా సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. ఇప్పటికైనా టీ పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చి మాదిగలకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.

గంజాయి విక్రయదారుడి అరెస్ట్

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన కొల్లూరి సంజీవ్‌కుమార్ గంజాయి విక్రయిస్తుండగా సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. సంజీవ్‌ను అక్కడి ఎస్సై దామోదర్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

తమ్మడపల్లి(జి)కి బస్సు సర్వీసు ప్రారంభం

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్–1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సర్వీసును డిపో మేనేజర్ మోహన్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మరెడ్డి మాట్లాడుతూ తమ్మడపల్లి (జి) గ్రామానికి హనుమకొండ నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్యను కోరడంతో వెంటనే వారు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సర్వీసు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్సు సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యే, ఎంపీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు భిక్షపతి, గుజ్జరి రాజు, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్ పాల్గొన్నారు.



బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న మోహన్‌రావు